# తక్కువ ధరకే ఇంటర్నెట్, కేబుల్ కనెక్షన్లు

- ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్ జీవీరెడ్డి

**ఒంగోలు సిటీ, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ) :** పేద, మధ్య తరగతి ప్రజలకు ఇంటర్నెట్, కేబుల్ కనెక్షన్స్, ల్యాండ్ ఫోన్‌లను అతి తక్కువ ధరకే ఏపీ ఫైబర్ నెట్‌వర్క్ సేవలు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆంధ్ర ప్రదేశ్ ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్ జీవి రెడ్డి తెలిపారు. గురువారం ఒంగోలు పట్టణంలోని సీవీఎన్ రీడింగ్ రూమునందు ఆంధ్రప్రదేశ్ ఫైబర్ నెట్‌వర్క్ ఉమ్మడి ప్రకాశం జిల్లా ఏపీఎస్ఎఫ్ఎల్ కేబుల్ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు అతి తక్కువ ధరకే ఫైబర్ నెట్, కేబుల్ కనెక్షన్లు, ల్యాండ్ ఫోన్ సదుపాయం అందుబాటులోకి తీసుకొచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇంటర్నెట్ సదుపాయం కల్పించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఏపీ ఫైబర్ నెట్ ద్వారా రానున్న రోజుల్లో 50 లక్షల ఫైబర్ నెట్‌వర్క్ కనెక్షన్లు ఇచ్చే విధంగా అడుగులు వేస్తున్నామన్నారు. జియో, ఎయిర్టెల్ నెట్‌వర్క్‌లు లాభాపేక్షతో నడుపుతామని, ఫైబర్ నెట్‌ను సర్వీస్ ఓరియంటేషన్ ద్వారా నాణ్యమైన సేవలు వినియోగదారులకు అందించేలా కృషి చేస్తున్నామన్నారు. నెట్‌వర్క్ సమస్యలు, సెటప్ బాక్స్ సమస్యలు తలెత్తితే త్వరితగతిన పరిష్కరించేలా సర్వీస్ సెంటర్లని ఏర్పాటు చేసి కస్టమర్లకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు చేపడుతామన్నారు. అతి తక్కువ ధరకే ఎంటర్టైన్మెంట్ ఛానల్స్ అన్నింటిని కూడా ఫైబర్ నెట్ ద్వారా ఇవ్వడం జరుగుతుం దన్నారు.



మాట్లాడుతున్న ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్ జీవీరెడ్డి

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



గ్రంథాలయాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఆదిలక్ష్మి

**టంగుటూరు డిసెంబర్ 19(ఆంధ్రప్రభ):** గ్రంథాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కాసు ఆది లక్ష్మి సూచిం చారు. స్థానిక గ్రంథాలయంను గురువారం జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కాసు ఆది లక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ కార్యదర్శి మాట్లాడుతూ గ్రంథాలయ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలి. పాఠకులు సంఖ్య పెంచుకునే బాధ్యత గ్రంథాలయ పాలకుడు దే. గ్రామస్థులు ను గ్రంథాలయ సభ్యులు గా చేర్చి సేస్సు కట్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకుడు వర్ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



మాట్లాడుతున్న తహసీల్దార్ జ్వాలా నరసింహారావు

**మర్రిపూడి డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ):** భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ గ్రామసభలు ఉపయోగపడతాయని తహసిల్దార్ ఎం జోలా నరసింహారావు అన్నారు. గురువారం మండలంలోని ధర్మవరంలో జరిగిన రెవిన్యూ గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో పేరుకుపోయిన భూ సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ గ్రామ సభలు దోహదపడతాయన్నారు. గ్రామసభలో వచ్చిన అర్జీలు అన్నిటినిసిబ్బంది ద్వారా సవివరంగా విచారించి వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేస్తామనిచెప్పారు.ఈ గ్రామ సభలో మండల సర్వే అంబటి బాల వెంకటరెడ్డి, దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి లీలా కృష్ణ వీఆర్వో శ్రీహరి , స్థానిక టిడిపి నాయకులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సచివాలయ సిబ్బంది రైతులు తదితరులున్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన ఎన్ఎస్‌పీ అధ్యక్షుడు



ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న బొమ్మలంపాడు నాయకులు

**సంతనూతలపాడు, డిసెంబర్19 (ఆంధ్రప్రభ):** ఒంగోలులో మంగమూరు రోడ్డు మర్రిచెట్టు దగ్గర సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ ని ఆయన నివాసంలో గురువారం గుమ్మళంపాడు గ్రామ నాయకులు ఎన్ఎస్ పి కాలువ ప్రెసిడెంట్ యన్ శ్రీనివాసరావు కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యం శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కనకయ్య, బి చెరువు ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, బి చంద్ర శేఖర్, వెంకట రామయ్య, రమణారావు కలిసి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

## 31వరకు ఫసల్ బీమా గడువు పెంపు

**మర్రిపూడి, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ):** రైతుల విన్నపం తో ప్రభుత్వం ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన 2024 నమోదు సమయం ఈనెలాఖరులోపు సిఎస్సి సెంటర్లలో ఆన్లైన్ పేమెంట్ చేసు కోవచ్చునని మండల వ్యవసాయ అధికారి సిహెచ్ వెంకటేష్ గురువారం తెలిపారు. గడువు ముగియడంతో రైతుల ఆకాంక్ష మేరకు నెల చివరి వరకు పొడిగించటం జరిగిందని మర్రిపూడి మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ అధికారి సిహెచ్ వెంకటేష్ తెలిపారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన 2024 రబీ సీజనులో సాగు చేసిన పంటలకు పంటల బీమా పొందుటకు ఇన్సూరెన్స్ చేపించుకొనని రైతులు యొక్క విన్నపం మేరకు ప్రభుత్వం గడువును పెంచడమైనదన్నారు.పంటల బీమా వర్తించు జొన్న, మొక్కజొన్న,మిరప ,వరి ,శనగ,మినుము లాంటి రబీ సీజనులో సాగుచేసిన 6 రకాల పంటలకు తేది 31 డిసెంబరు 2024 వరకు భీమా నగదు చెల్లించుటకు అవకాశం ఉందన్నారు. రైతులంతా ఆవకాశాన్ని సద్వినియోగపరచుకోవా లన్నారు. పూర్తి వివరముల కొరకు రైతులు గ్రామ సహాయకులను సంప్రదించి ప్రభుత్వ సేవలను పొందాలన్నారు.

## 21న మెగా రక్తదాన శిబిరం

**సంతనూతలపాడు, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ):** ఈనెల 21 సంతనూతలపాడులో ఉదయం 10 గంటలకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్టు సంతనూతలపాడు మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచి రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి డాక్టర్ మేరుగా నాగార్జున, జిల్లా వైసీపీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి తదితరులు మెగా రక్తదాన శిబిరంనకు హాజరు కానున్నారు. మెగా రక్తదాన శిబిరంలో అధిక సంఖ్యలో వైసీపీ నేతలు, అభిమానులు పాల్గొని రక్తదానం విజయవంతం చేయాలని చెంచి రెడ్డి కోరారు. ఈ సందర్భంగా జరిగే కేక్ కటింగ్, మెగా రక్తదాన శిబిరంలో వైసిపి నేతలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా చెంచి రెడ్డి పేర్కొన్నారు.

## పెండింగ్ చలానాలు కట్టుకోవాలి



ఎస్సై మహేంద్ర

**జరుగుమల్లి, డిసెంబరు19 (ఆంధ్రప్రభ):** ద్విచక్ర వాహనాలతో పాటు నాలుగు చక్రాల వాహనాలు పెండింగ్ చలాన లను త్వరగా కట్టుకోవాలని లేనిచో ప్రభుత్వ ఆదేశాల మేరకు వాహనాలు జప్తు చేయటం జరుగుతుందని జరుగుమల్లి సబ్ ఇన్స్పెక్టర్ బి మహేంద్ర తెలిపారు. జిల్లా పోలీస్ అధికారి ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ప్రతి చోట కార్డన్ సెర్చ్ లో భాగంగా వాహన తనిఖీలు జరుగుతున్నాయని, వాహన యజమానులు తక్షణమే తమ వాహనాల పై చలాన లు ఉన్నాయమో చూసుకొని, యాప్ ల ద్వారా గాని ఇం టర్నెట్ పాయిట్లలో గాని, బ్యాంక్ లలో గాని వాహన చలాన బాకీలు త్వరగా చెల్లి ంచాలని తెలిపారు. చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలను పోలీస్ శాఖ కార్డన్ సెర్చ్ లలో భాగంగా చలానలు పెండింగ్ ఉన్న వాహనాలు దొరికితే జప్తు చేయటం జరుగుతుందని తెలిపారు. వాహన యజమానులు దీన్ని హెచ్చరిక గా భావించి పెం డింగ్ చలాన లు కట్టుకొని పోలీస్ శాఖ అధికారులకు సాహకరించాలని తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

**సంతనూతలపాడు, డిసెంబర్19 (ఆంధ్రప్రభ):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్లో చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండలంలోని చంద్రపాలెం అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం వ్యకాసం ఆద్వర్యంలో నిరసనను తెలిపారు. ఈ సంధర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భరతజాతి ముద్దు బిడ్డ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరమన్నారు. దీనిపై అమిత్ షా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండు చేశారు. ఈ కార్య క్రమంలో వ్యకాసం మండల కార్యదర్శి అన్నవరపు శేషారావు, సంఘం నాయకులు దారా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ క్రిస్మస్ వేడుకలు

**మార్కాపురంటౌన్,డిసెంబర్19(ఆంధ్రప్రభ):** పట్టణంలోని ఏబియం కాంపౌండ్‌లో గల తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చ్ లో ఘనంగా యూత్ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులుగా విజయవాడకు చెందిన రెవరెండ్ డాక్టర్ పాల్ ఇమ్మానియేల్ క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినాన్ని ప్రపంచ దేశాలలో ఘనంగా నిర్వహించుకుంటారని ఆయన తెలిపారు, యువత సన్మార్గంలో నడవాలని దేవుడు చెప్పిన ఆజ్ఞలను పాటించాలని ఆయన అన్నారు. అనంతరం యువత నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. క్రిస్మస్ కేకును, క్యాండిలైట్ సర్వీసు చర్చి కమిటీ సభ్యులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూత్ డైరెక్టర్ దేవరకొండ సౌమ్య, చర్చి అధ్యక్షులు సామ్యూల్, ఉపాధ్యక్షులు, ఆర్ధర్, కార్యదర్శి జయరావు, కోశాధికారి రామస్వామి, చర్చి పాస్టర్ రెవరెండ్ అమృత్తేజ్, యూత్ సభ్యులు వినుకొండ శ్యాంప్రకాష్, పెద్ద పోగు విజయకుమార్, దారి వేముల బాబీ,సత్య స్రవంతి, హర్షిత, లీనా గ్రేస్, రాజ్ కమల్,సాగర్, డెన్నిస్, సుధీర్, సుస్మిత, జాన్, అశోక్,కిట్టు యూత్ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.




వేడుకల్లో పాల్గొన్న చర్చి కమిటీ సభ్యులు

# ఫసల్ బీమా యోజన వ్యవధి పెంపు

**జరుగుమల్లి, డిసెంబరు 19 (ఆంధ్రప్రభ):** ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన 2024 నమోదు సమయం మించిపోవటంతో రైతుల ఆకాంక్ష మేరకు నెలకరు వరకు పొడిగించటం జరిగిందని జరుగుమల్లి వ్యవసాయ అధికారి డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన 2024 రబీ సీజనులో సాగు చేసిన పంటలకు పంటల బీమా పొందుటకు ఇన్సూరెన్స్ చేపించుకొనని రైతులు యొక్క విన్నపం మేరకు ప్రభుత్వం గడువును పెంచడమైనదన్నారు.పంటల బీమా వర్తించు జొన్న, మొక్కజొన్న,మిరప ,వరి ,శనగ,మినుము లాంటి రబీ సీజనులో సాగుచేసిన 6 రకాల పంటలకు తేది 31 డిసెంబరు 2024 వరకు భీమా నగదు చెల్లించుటకు అవకాశం ఉందన్నారు. రైతులంతా ఆవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు. పూర్తి వివరముల కొరకు రైతులు వారి గ్రామంలోని గ్రామ సహాయకులను సంప్రదించి ప్రభుత్వ సేవలను పొందాలన్నారు.

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 30.12.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరూ ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942511187 | లక్కంరాజు ఆర్ రాజు | తండ్రి వెంకటేశ్వరరాజు | 3-84, భీమవరం, ఉలవపాడు మండలం, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్ -523292 | 19-04-2024 | 186926.67 |

**వేలం తేది : 30.12.2024న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్